RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

CINEMA

# QUICK TODAY

quicktodaynews.com

గురువారం 26 ఫిబ్రవరి 2026





## దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి

### తమన్నా భాటియా వెల్లడి

నటీనటులు ఇండస్ట్రీల్రో వరుస అవకాశాలు ఉన్నప్పుడే వేరే ఆదాయ మార్గాలు చూసుకోవాలని నటి తమన్నా అన్నారు. లేదంటే తర్వాత చాలా ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. 15 ఏళ్ల వయసులో పరిశ్రమలోకి వచ్చిన తమన్నా 21 సంవత్సరాల నుంచి అగ్ర హీరోల సరసన నటిస్తూ మెప్పిస్తున్నారు. కొత్తగా నగల వ్యాపారాన్ని కూడా ప్రారంభించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ తన తండ్రి నుంచి ఆర్థిక ప్రణాళికలు నేర్చుకున్నట్లు తెలిపారు. నేను ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో నా ఆర్థిక వ్యవహారాలన్నీ మా నాన్నే చూసుకున్నారు. నాకు ఎంతో మద్దతు ఇస్తూ.. మార్గనిర్దేశర చేశారు. ఇప్పుడు నేను జాగ్రత్తలు తీసుకుంటూ రియల్ ఎస్టేట్, నగల వ్యాపారాలతో పాటు ఎన్నో రంగాల్లో పెట్టుబడులు పెట్టాను. అవే నాకు భవిష్యత్తులో ఉపయోగపడతాయి. నేను ఇలా ఆలోచించడానికి నా తండ్రే కారణం. ఆయనే వల్లే ఈ క్రమశిక్షణ నేర్చుకున్నాను. అందరికీ ఈ విషయంలో దూరదృష్టి అవసరం. ముఖ్యంగా ఇండస్ట్రీల్రో ఉన్నవారు అవకాశాలు ఉన్నప్పుడే సరైన మార్గాల్లో డబ్బు ఆదా చేసుకోవాలి. దాన్ని పెంచుకునే దారులు కనిపెట్టాలి. లేదంటే చివరకు ఏవి మిగలదు' అని తమన్నా అన్నారు. ఇక ఈ ఏడాది తమన్నా వరుస ప్రాజెక్ట్‌లతో సందడి చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సిద్దార్థ్ మల్హోత్రాతో కలిసి ఆమె నటించిన 'వివాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట' మే15న విడుదల కానుంది. అలాగే అజయ్ దేవ్‌గణ్, సంజయ్‌దత్ నటిస్తోన్న 'రేంజర'లో తమన్నా కూడా కీలక పాత్రలో కనిపిస్తున్నట్లు సమాచారం.



## నేడు పెళ్లి పీటలు ఎక్కబోతున్న విజయ్ - రష్మిక జంట

### అంగరంగ వైభవంగా వివాహం నిర్వహణకు ఏర్పాట్లు

### రెండు సంప్రదాయాల ప్రకారం వివాహం

టాలీవుడ్ మోస్ట్ లవబుల్ కపుల్‌గా గుర్తింపు పొందిన విజయ్ దేవరకొండ రష్మిక మందన్నలు మరికొద్దిగంటల్లో పెళ్లి పీటలు ఎక్కబోతున్న విషయం మనందరికి తెలిసిందే. ఎన్నేళ్లుగానో ప్రేమలో ఉన్న ఈ జంట తమ సంబంధాన్ని అధికారికంగా ప్రకటించిన తర్వాత అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపైంది. ఇప్పుడు "వెడ్డింగ్ ఆఫ్ విరోష్" పేరిట జరగనున్న ఈ వివాహ వేడుకపై దేశవ్యాప్తంగా చర్చ సాగుతోంది. ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని అందమైన సరస్సుల నగరం ఉదయ్‌పూర్‌లో అత్యంత రహస్యంగా, పరిమిత అతిథుల సమక్షంలో ఈ వేడుక జరుపుకోనున్నారు. సుమారు 100 మంది అతిథులు మాత్రమే ఈ వేడుకకి హాజరవుతారని సమాచారం. ఇప్పటికే ఇరు కుటుంబ సభ్యులు, సన్నిహితులు ఉదయ్‌పూర్ చేరుకున్నారు. సంగీత్, హల్దీ, మెహందీ వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వీరి వివాహం రెండు సంప్రదాయాల ప్రకారం జరగనుందని తెలుస్తుంది. విజయ్ దేవరకొండ తెలుగు కుటుంబానికి చెందినవారు కాగా, రష్మిక మందన్న కర్ణాటకలోని కొడగు జిల్లా వాసి. ఆమె కొడవ కమ్యూనిటీకి చెందినవారు. ఈ కారణంగానే ఉదయం తెలుగు సాంప్రదాయం ప్రకారం, సాయంత్రం కొడవ ఆచార ప్రకారం వివాహం జరగనుందని ఫిలింనగర్ వర్గాలు చెబుతున్నాయి. కర్ణాటకలోని కొడగు జిల్లాలో నివసించే కొడవ సమాజానికి ప్రత్యేకమైన సంస్కృతి, సంప్రదాయాలు ఉన్నాయి. వీరి వివాహాన్ని "మంగళ" అని పిలుస్తారు. హిందూ వివాహం ప్రకారం అగ్నిగుండం, సప్తపది వంటి ఆచారాలు వారికి ఉండవు. అయితే ఆయుధాలకు ప్రత్యేక పూజ చేస్తారు. వరుడు కత్తి ధరించి ఊరేగింపుగా వచ్చి, అరటి బోదెలను నరికే ఆచారం ప్రత్యేకంగా ఉంటుంది.

## మార్చి 4న ఆహాలోకి ఓంశాంతి శాంతి శాంతిః

తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః' ఓటీటీలోకి రాబోతుంది. ఇటీవలే ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం డిజిటల్ వేదికగా రాబోతున్నట్లు తాజాగా ప్రకటించింది. మలయాళంలో సంచలన విజయం సాధించిన 'జయ జయ జయ జయ హే' చిత్రానికి అధికారిక రీమేక్‌గా తెరకెక్కిన ఈ సినిమా, మార్చి 4 నుంచి ప్రముఖ తెలుగు ఓటీటీ ఎa`లాట్‌ఫారమ్ 'ఆహా'లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబదం వెల్లడించింది. అయితే ఆహా గోల్డ్ సబ్‌స్కె బర్లకి మాత్రం ఒకరోజు ముందుగానే అందుబాటులోకి రాబోతున్నట్లు తెలిపింది. ఏఆర్ సజీవ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో భర్త వేధింపులను ఎదిరించి తన ఆశయాల కోసం పోరాడే ఇల్లాలు ప్రశాంతి పాత్రలో ఈషా రెబ్బా, ఆమె భర్త ఓంకార్ నాయుడుగా తరుణ్ భాస్కర్ నటించారు. జనవరి 30న థియేటర్లలో విడుదలైన ఈ మూవీలో బ్రహ్మాజీ, రోహిణి, శివన్నారాయణ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు.



## తమిళ మూవీలో వైష్ణవి చైతన్య

తెలుగులో ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన బేబి సినిమాతో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది వైష్ణవి చైతన్య . ఈ భామ ప్రస్తుతం ఆనంద్ దేవరకొండతో మరో సినిమా చేస్తూ బిజీగా ఉంది. కాగా ఈ బ్యూటీ ఇక తమిళంలో కూడా తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అయిందన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. వైష్ణవి చైతన్య, పాపులర్ కోలీవుడ్ కంపోజర్ కమ్ యాక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ హీరోగా తెరకెక్కబోతున్న సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని తాజా కథనాలు సోషల్ విÖడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ భామ ఇప్పటికే తమిళంలో అజిత్ కుమార్ నటించిన వలిమైలో కామియో రోల్‌లో మెరిసింది. ఇదే నిజమైతే వైష్ణవి చైతన్యకు తమిళంలో హీరోయిన్‌గా తొలి సినిమా ఇదే కానుంది. మొత్తానికి వైష్ణవి చైతన్య బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లతో సౌతిండియన్ ఫిలిం ఇండస్ట్రీలో తనకంటూ స్పెషల్ ఐడెంటిటీ తెచ్చుకోవాలనే ప్రయత్నంలో బిజీగా ఉన్నట్టు తాజా అప్‌డేట్ చెప్పకనే చెబుతోంది. రానున్న రోజుల్లో వైష్ణవి చైతన్య నుంచి ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి.



**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com